కళ్ళున్నా చూడ్డం తెలీకపోతే, ఆ కళ్ళలో కన్నీళ్ళే వుంటాయి, ఆ చేతులకు చాకిరీయే తెలుసు. ఆ కళ్ళకే చూపొస్తే...ఆ చేతుల్లో బలం అప్పుడు అర్థమవుతుంది !

తొమ్మగు బండ

సదానంద్ శారద

అతని మొహంలో విసుగులేదు.

అతని వొంటిమీద అంగీలేదు.

అతని వయసు మూడు పదులు దాటలేదు.

అతని పేరు గంగడు-

అతని తల్లి బ్రతికివుంటే ప్రేమగా "గంగన్నా" అని పిలిచేది. తండ్రివుంటే "గంగులూ" అనేవాడు. అతనికో పదెకరాల పొలంవుంటే గంగారావుదొర అయ్యేవాడు. అతనికి డబ్బుంటే షావుకారు గంగయ్య అయ్యేవాడు.

ప్రస్తుతం పాపారావు మనవడికి గుర్రం అయ్యాడు. ఇంకాస్సేపట్లో పాపారావు మనవరాలికి నిచ్చెన అవుతాడు. ఆ అమ్మాయికి గన్నేరు పూల గుత్తి అందడం లేదు.

"ఒరే గంగడూ పూలగుత్తి అందడం లేదురా...." అని పిలిచింది—

"నేను తెంపియ్యనా అమ్మగోరూ ...." అంటూ వెళ్ళాడు గంగడు.

"ఉహూఁ...నేనుతెంపుకుంటా" అంది.

అతని వీపుమీదికి ఎక్కి ఆ అమ్మాయి పూలగుత్తులు కోసుకుంది. మొహాన నవ్వులు పూసుకుంది.

అంతలో పాపారావు భార్య రంగమ్మగారు— "అరేయ్ పెదబాబు స్నానం చేస్తడట. నీళ్ళు తోడుపో ...." అని చెప్పారు.

గంగడు నీళ్ళు తోడడానికి వెళ్తుంటే పాపారావు— "జల్దిన కచ్చరం కట్టమన్నగదరా....కట్టినవా ?" అని అడిగాడు.

గంగడు రంగమ్మగారి వంక చూశాడు- ఇందాక కచ్చరం కట్టడానికి వెళ్తుంటే ఆమె వద్దన్నారు.

"అమ్మగోరు వొద్దన్నరు దొరా...." చేతులు నులుముకుంటూ అన్నాడు గంగడు.

"నేను కట్టమన్నకదా. కట్టుపో.నడూ" కోపంగా అన్నాడు పాపారావు.

ఎవరు చెప్పింది చేయాలో అర్థంగాక భయపడుతూ గంగడు రంగమ్మగారి వంక చూశాడు.

"ఇప్పుడెందుకండి కచ్చరం? అరేయ్ నువ్వు నీళ్ళుతోడు పో...." అన్నారు రంగమ్మగారు.

గంగడు భయంగా దొరవైపు చూశాడు.

"ఇంక ఈడనే నిల్చున్నవేందిరా.... పో ...." కసురుకున్నారు రంగమ్మగారు.

దొర మాట్లాడకపోవడంతో నీళ్ళు తోడడానికే వెళ్ళాడు గంగడు- "ఇప్పుడు కచ్చరం ఎందుకండి ?" అని అడిగారు రంగమ్మగారు భర్తను.

"జెర కల్లెడకుపోయే పనుంది...."

"మీకు పనిలేంది ఎప్పుడుగాని పెద బాబు ఇల్లెందకు వెళ్తున్నాడు రేపు పోదురు లెండి."

"వాడు పోయేది మధ్యాహ్నం కదే.... అప్పటోరకు రానూ....అయినా పెదబాబు కొత్తగా పోతున్నాడా ఇల్లెంద? పోయి వస్తూనే వుంటాడు కదా...."

"పిల్లలు బస్సులో పోరట- కచ్చరంలో పోతమని ముచ్చటపడుతున్నరండి-"

"నేను రాగానే పంపొచ్చులే.... తయారయి వుండమను" — అంటూ భుజంమీద కండువా వేసుకొని వెళ్ళిపోయాడు పాపారావు.

గంగడు దొరగోరిని కల్లెడకు తీసుకపోయి తీసుకవచ్చేసరికి సూర్యుడు నడినెత్తిమీదికొచ్చాడు. ఎండ ఎర్రగా వుంది. గంగడి కడుపులో ఎలుకలు పరుగెడుతున్నాయి.

దొరగారి పెద్దకొడుకు అత్తగారింటికి వెళ్ళడానికి ఆత్రపడుతున్నాడు. అక్కడికి పదిహేనుమైళ్ళ దూరంలో వుంది అతని అత్తగారి ఊరు ఇల్లెంద. భార్య పుట్టింట్లోనే వుంది. ఇద్దరు పిల్లల్ని తీసుకొని తనే వచ్చాడు. మామగారికి కొడుకులు లేనందున వ్యవహారాలు చక్కబెట్టడానికి రెండు ఊర్ల మధ్య తిరుగుతుంటాడు.

"ఈ పెట్టె కచ్చరంల పెట్టుపోరా.." అని గంగడికి ఒక పెట్టె చూపించాడు—

గంగడు పెట్టెనెత్తుకొని పోతుంటే....

"అరేయ్ ఆ ఎడ్లు అలిసిపోయినయి కావచ్చు.... వాటిని విప్పి మేతేసి వేరే ఎడ్లు కట్టుకపో...." అన్న పాపారావు మాటలు వెనకనుంచి వినిపించాయి.

"అట్లనే అయ్యా...."అంటూ వెళ్లాడు గంగడు.

పాపారావుకు ఎడ్లమీద ఎనలేని జాలి..!

పాపారావు పెద్దకొడుకును. అతని పిల్లల్ని మోస్తూ కచ్చరం బయలుదేరింది.

*   *   *

బండి చక్రంలా కాలచక్రం గిర్రున తిరుగుతోంది—

బండి ముందుకు పోతోందిగాని చక్రం తనచుట్టు తాను తిరుగుతోంది....

పశువుల పాకముందు కూర్చొని గంగడు పలుపుతాళ్ళు పేనుతున్నాడు.

"ఒరేయ్ ఇట్రా...."

పేనుతున్న తాళ్ళు కట్టెకు చుట్టి పరుగు పరుగున వెళ్ళాడు గంగడు.

"బస్సొచ్చే టైం అయిందా?"

"అయింది చినబాబూ...."

"చినబాబు" పాపారావు చిన్నకొడుకు. పేరు కె. కె. రావు. పూర్తి పేరు కేదార



అన్ని రకముల వంట పనులకు

JOHNSON

కుకింగ్ రేంజి

సోనో విజన్,

ఏలూరురోడ్డు, విజయవాడ—2.

Suvarna

హల్లో! ఒక క్షణం ఆగి ఆలోచించండి!

కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ స్కూలు మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలలో రాష్ట్రంలో మొదటి ఆరు స్థానాలు శ్రీ విద్యావిహార్, ఆదర్శ గురుకుల విద్యాసంస్థ ఎలా కైవసం చేసుకోగలిగారు! పరీక్షలలో నూటికి నూరు శాతం విజయాలను ఎలా సాధించారు! సంస్థ ప్రతి సంవత్సరమూ అనుకొన్న లక్ష్యాలను ఎలా సాధించగలుగుతుంది!

లక్ష్యసాధనకు కఠోర పరిశ్రమకు మించినది లేదని మా అభిప్రాయం. విద్యార్థులు నడువవలసిన పద్ధతిలో నడిపి. విద్యా వినయ సంపన్నులుగా తీర్చిదిద్దినట్లయితే ఉత్తమ ఫలితాలు తప్పక లభిస్తాయి అనే మా నమ్మకం ఎన్నడూ వమ్ము కాలేదు.

ఈ సంవత్సరం యిలాంటి విజయాలను ఎన్నింటినో సాధించాలని ఉత్సాహంగా ముందుకు సాగుతున్న మాకు పూర్వముకన్న ఇతోధికంగా మీ అండదండలు అందచేసి మా పురోగమనానికి మీ చిన్నారుల చక్కటి భవిష్యత్తుకు పూలబాటలు వేయటానికి పదా మీ ఆదరాభిమానాలు కాంక్షించుచున్నాము.

ఆలోచించి వెంటనే చేర్పించండి

స్థాపితం : 1962   ఫోన్ : 22084

శ్రీ విద్యా విహార్,

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

రింగ్ రోడ్, లలితానందనగర్,

నవభారత్ గెస్ట్‌హౌస్ దగ్గర, గుంటూరు-522 006.

పట్టణ వాతావరణమునకు దూరంగా ప్రశాంత వాతావరణంలో బాలబాలికలకు ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి గలదు.

సైనిక స్కూలు కోరుకొండ, డెహరాడూన్ మిలిటరీ కాలేజి, హైదరాబాదు, ఋషివాలీ మరియు ఇతర రాష్ట్రములలోగల పబ్లిక్ స్కూల్స్ స్కాలర్‌షిప్ పరీక్షలు, తాడికొండ, సర్వేల్లి, కొడిగన్‌హల్లి, వికారాబాద్ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలకు మొదలగు కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ నిచ్చుటలో దక్షిణ భారత దేశము నందలి పేరెన్నికగన్న సంస్థ.

నర్సరీ నుండి 10వ తరగతి వరకు

ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలో బోధన.

* స్థానికులకు స్కూలు బస్సు సౌకర్యము కలదు *

వివరములకు వెంటనే ప్రాస్పెక్టస్‌కై వ్రాయండి.

ప్రిన్సిపాల్ : యం. వి. పూర్ణచంద్రరావు

డైరెక్టర్ : యం. వి. రామకృష్ణారావు



కేశవరావు. చదివేది పట్నం కాలేజీలో బి. ఏ. కాల్చేవి పొడుగాటి సిగరెట్లు.... ఖాళీచేసేవి ఖరీదైన సీసాలు. నిల్చున్నది అరుగుముందు తొక్కుడు బండమీద. పల్లెటూరు అతనికి ఖైదు. ప్రస్తుతం అతనికి సెలవులు. ఎన్నటికైనా తాను ప్రధాన మంత్రినో....కాకపోతే కనీసం ముఖ్య మంత్రినో అయి గరీబులను, పల్లెటూళ్ళను లేకుండా చేయాలనుకుంటున్నాడు. ఇప్పుడు మాత్రం సిగరెట్లు కావాలనుకుంటున్నాడు—పల్లెటూళ్లో తన సిగరెట్లు దొరకవు.... సీసాలు దొరకవు.... అందాలు దొరకవు.... కాగితం పూలు దొరకవు.... కాల్గేట్ నవ్వులు దొరకవు.... కాబరే డ్యాన్సులు దొరకవు.... క్యాహై "పల్లెటూర్"మే హటావో !

త్వరగా
మూలశంకకు
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
–శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కొతుంది. సకాలంలో హెడెన్సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేపనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు! హెడెన్సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్సా చికిత్స చేసుకుంటే ముమ్మందు శస్త్రచికిత్స అవసరముండదు!

3627 TG

ఓ పచ్చకాగితం.... ఓ కాగితంముక్క గంగడికిచ్చి "డ్రైవర్కివ్వు.... నేనిచ్చానని చెప్పు- రాత్రి ట్రిప్లో వచ్చేప్పుడు తెమ్మను. జాగ్రత్త ఎవరికీ చెప్పకు——" అన్నాడు.

తలూపి చీటీ, డబ్బులు రుమాలులో దోపుకొని వెళ్ళాడు గంగడు.

దొడ్డిదారిగుండా వెళ్ళబోతుంటే ప్రక్క గదిలోంచి "ఒరేయ్ గంగా...." అని పిలిచింది.

"పిలిచింర్రా చిన్నమ్మా...." గదిలోకి వెళ్ళాడు గంగడు.

"ష్.... మెల్లగా...." అంటూ చిన్నమ్మ దగ్గరికి పిలిచింది. "మోహన్రావు లేడూ...."

"ఎవలూ రంగారావుదొర కొడుకా?"

"ఆఁ.... ఈ చీటీ ఎవరూ చూడకుండా అతనికివ్వు—"

"అట్లనే...."

"జాగ్రత్త ఎవరికీ తెలవొద్దు."

"నా పాణంబోయినా చెప్ప చిన్నమ్మగోరూ, మీరు బుగులు పడకుండ్రి"

ఆ కాగితంకూడా రుమాలులో దోపుకొని బయటికొచ్చాడు గంగడు.

నడుస్తున్న గంగడికి ఒక సమస్య యెదురయింది. ముందు చినబాబుచీటీ బస్ డ్రైవర్కివ్వాలా? ....లేక చిన్నమ్మగారి చీటీ మోహన్రావు కివ్వాలా? "బస్సు టైయిం అయిందిగదా....ముందుగాల చినబాబుగోరిచీటే యిచ్చి పోతా...." అని "వడ్ల గిర్ని" వైపు నడిచాడు గంగడు. పట్నంనుంచి వచ్చేబస్ అక్కడికివచ్చి అక్కణ్నుంచే తిరిగిపోతుంది.

గంగడు వెళ్ళేసరికి "వడ్ల గిర్ని'దగ్గర ఎదురు చూపులెన్నో నిల్చున్నాయి. గంగడి చూపులుకూడా యెదురు చూపులై నిల్చున్నాయి.

పది నిమిషాలు అయింది....పావుగంట అరగంట అయింది. ఎంతకూ బస్ రాదు. ఎదురుచూసేదేదీ తొందరగా రాదు!

"ఇంతల చిన్నమ్మగోరి చీటన్నా ఇచ్చి రాకపోతి...." అనుకున్నాడు గంగడు. "పోయి ఇచ్చొద్దునా...." అని రెండడుగులు వేసి ఆగిపోయాడు. "ఇంతల బస్ గిట్టవచ్చి ఎళ్ళిపోతే? రంగారావు దొర కొడుకు యాడికి పోతడు.... ఊర్లనే ఉంటడు.... బస్ ఊర్లె ఉండదు. జెరసేపె నిలబడిపోతది. ముందుగాల చినబాబుగోరి చీటే ఇచ్చిపోతా...." అని తిరిగి బస్ కోసం ఎదురుచూస్తూ నిల్చున్నాడు.

మరో పావుగంట గడిచి పది నిమిషాలయింది.

"ఇయ్యాల బస్సు గింత జాము చేయబట్టె...." అని అడిగాడు పక్కననిల్చున్న ఓ ఎదురు చూపును గంగడు.

"ఆఁ గెప్పుడు జల్దిన వచ్చింది గనుక.." అని నిట్టూర్చిందా చూపు.

గంగడి రుమాలు బరువెక్కిపోతున్నది.... కాళ్లు తొందరపెడుతున్నాయి. చూపులు దొర ఇల్లవుతున్నాయి.... దొర సుబ్బిశెట్టి పొలం దున్నడానికి వెళ్ళమన్నాడు—

వడ్ల గిర్నిలో బస్ దుమ్ము దూరడానికి, పల్లె చెవిలో బస్ హారన్ మ్రోగడానికి మరో అరగంట పట్టింది.

డ్రైవర్కు చినబాబు చీటీ, డబ్బులిచ్చి.... మోహన్రావును ఒంటరిగా కలుసుకోడానికి రంగారావు దొర ఇంటిముందు చాలాసేపు తచ్చాడుతూ నిల్చున్నాడు గంగడు.

ఆ తరువాత—

భయం భయంగానే ఇంట్లో అడుగు పెడుతున్న గంగడికి "ఎక్కడికి పోయినవురా ఇంతసేపు?" అన్న దొర గర్జన వినిపించి వణికిపోయాడు.

"చెప్పవేందిరా?...."అది మాటకాదు. పిడుగు!

"నిన్ను ఈడ కూసోని పలుపుతాళ్ళు పేనమన్నానా లేదా? ....సుబ్బిశెట్టి పొలం దున్నడానికి పొమ్మన్నానా లేదా?...." అని హంటర్ తీశాడు.

గంగడు లేడిలా బెదిరిపోయాడు.... ఆకులా వణికిపోయాడు.

"ఈ తాళ్ళీడ పడేసి యెక్కడికి పోయినవో చెప్పు?...." హంటర్ కొస ఆచ్ఛాదనలేని గంగడి వీపును నిప్పులా తాకింది.

తమ పనులేకాక యితరుల పొలాల్లో కూడా గంగడితో పనిచేయిస్తుంటాడు పాపారావు. గంగడికి పోసేది రెండు పూటల అంబలి. కాని గంగడు బయటి పనికిపోతే తెచ్చిపోసేవి కుంచాలకొద్ది గింజలు. అలాంటోడు తనకు తెలియకుండా ఎవరికైనా దొంగతనంగా పనిచేస్తూ గింజలు సంపాదిస్తున్నాడేమోనని.... పాపారావుకు అనుమానం. వీడినిలా వొదిలేస్తే చేయి దాటిపోతాడు. పాపారావు మొహం కోపంతో కందగడ్డలా అయింది.

"చెప్పిన పనులు చేయకుండా బయటి తిరుగుళ్ళు మరిగినావురా లంబ్డికొడకా.." అంటూ గంగడిమీదకి దూకాడు- గండు పిల్లి మీసం ఉన్న, గుండెలో సీసం ఉన్న ఆరడుగుల పాపారావు-

"చెప్పురా. ఏడికి పోయినవో చెప్పు." హంటర్ కొసలు గంగడి వీపు మీద గంతులు వేశాయి.

ఏం చెప్పాలి?.... "చినబాబుగోరు" పంపారని చెప్పడానికి వీల్లేదు. "చిన్నమ్మగోరు" పంపారు అనడానికి వీల్లేదు. నోరు మూసుకోడానికి వీలుంది. తల వంచుకోడానికి వీలుంది....వీపును దొర హంటర్‌కు వప్పజెప్పడానికి వీలుంది....అదొక్కటే గంగడు చేయగలిగింది.

ఆ హంటర్ కెంతకసో నల్లని వొళ్ళంటే....గంగడి వీపుమీద ఎరుపు గీతలు గీసింది. చేయని తప్పుకు గంగడు చావుదెబ్బలు తిన్నాడు. చేయని తప్పుకు దెబ్బలు తినడానికే గంగయ్యలు పుడతారు.

కొట్టి....కొట్టి .... తన ఆజానుబాహువులు అలిసిపోయేదాకా కొట్టి.... "లంబ్డి కొడుక్కి కొవ్వెక్కింది....వీడికి కూడు పెట్టకుండ్లి...." అంటూ బూతులు తిట్టి కాలితో తన్నాడు పాపారావు.

"చినబాబుగోరు" గది నుంచి బయటికి రాలేదు.

"చిన్నమ్మగోరు" గది నుంచి బయటికి రాలేదు. రాతి నుంచి పూవురాదు.

మండే వీపును మోస్తూ.... దూకే కన్నీళ్ళను దాస్తూ.... పలుపుతాళ్ల పేనసాగాడు గంగడు.

మధ్యాహ్నం పన్నెండయింది. పాపారావు ముందు గదిలో భుక్తాయాసంతో మెలికలు తిరిగిపోతున్నాడు. రంగమ్మగారు పగటి కునుకు తీస్తున్నారు- చినబాబు మెల్లగా గంగడి దగ్గరికి వచ్చి అడిగాడు..

"డ్రైవర్‌కు నేనిచ్చినవి ఇచ్చినవా?"

తలెత్తిచూశాడు గంగడు.

"ఇచ్చిన బాబూ...." అన్నాడు. చినబాబుగోరి మొహంలోని తృప్తిని చూశాడు.

గంగడి నీళ్ళు నిండిన కళ్ళను చినబాబు చూడలేదు.



ప్రియమైన పాఠకులకు విలువైన ప్రచురణలు

త్వరలో

గోపీచంద్ రచనలు
* పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా
* యమపాశం
* అసమర్థుని జీవయాత్ర

మల్లాది వెంకటకృష్ణమూర్తి రచనలు
* స్రవంతి * బలికోరిన వజ్రాలు
* బ్రతుకు భయం
* మిసెస్ పరాంకుశం

R. సంధ్యాదేవి రచనలు :
* మువ్వల మురళి
* హరిచందనం
* ప్రేమ మకుటం

కావిలిపాటి విజయలక్ష్మి రచన
* రత్న పరాజయం

నలుగురు ప్రసిద్ధ రచయిత్రుల గొలుసు నవల
* అపరాజిత

డీలక్స్ పబ్లికేషన్స్
ఏలూర్ రోడ్, విజయవాడ-2

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు..
★ఫుల్‌వాయిల్, అఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు...వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట.........విజయవాడ-2.

డబ్బులేదు-ఉద్యోగంలేదు-రాబడిచాలదు
ఏంచేయాలని బాధపడుతున్నారా-చదవండి
అంబడిపూడి పుస్తకాలు
బుద్ధివికాసానికి...సమస్యా పరిష్కారానికి..
1] సినిమాలో నటించడమెలా రూ 5/-
(సినిమాల్లో, నాటకాల్లో, టెలివిజన్‌లో, మిమిక్రీ)
2] వ్యాపారాభివృద్ధికి ఏమిచేయాలి రూ10/
3] డబ్బు సంపాదించడమెలా - రూ 5/-
4] లక్షలు సంపాదించడమెలా- రూ 5/-
5] గెలుపు నీదే — రూ 5/-
6] అరచేతిలో వైకుంఠం - రూ 5/-
(అందర్నినమ్మించడమెలా?)
7] శుభశకునాలు - రూ 3/-
8] ఉద్యోగాలు కావాలా - రూ 3/-
రూ 45/రూ పంపినవారికి పై
పుస్తకాలు రిజిష్టర్డు పోస్టులో
పంపుతాను. వి పి పి పద్ధతి లేదు
జలజ ప్రచురణలు
విజయవాడ-3 VANI PUBS.

డా॥ పి. వి. కె. రావ్, B. A..
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్టు

వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్ఖలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700. 1010

గంగడి ఎరుపు చారల వీపును చిన బాబు చూడలేదు.

ఈల వేసుకుంటూ మేడమీది తన గది లోకి వెళ్ళిపోయాడు. అసలు తనే వెళ్ళి వద్దామనుకున్నాడు. కాని మూడురోజులు కాలేదు పట్నం పోయివచ్చి.... మళ్ళి వెళ్తే తండ్రి కోప్పడతాడేమోనని భయం.

మరికొంచెం సేపటికి గంగడి దగ్గరికి చిన్నమ్మ వచ్చింది.

"చీటీ ఇచ్చినవా?...." అని గుసగుసగా అడిగింది.

తలూపాడు గంగడు.

ఆమె కళ్ళు ఆనందంతో మెరిశాయి....

ఆమె పాపారావు కూతురు.

ఆమెకు పెండ్లయి రెండేండ్లయింది.

ఆమె ఒంటి మీద అరకిలో బంగారం వుంది.

ఆమె ఒడిలో కుక్కపిల్లి ఆడుకుంటోంది.

* * *

సాయంకాలం ఆరు గంటలయింది.

సందె వెలుగులు ఊరి చెమట కడుగుతున్నాయి. పశువులు, రేపటి పనులు ఊరికి తిరిగొస్తున్నాయి. కొన్ని పశువులు అడవిలో మేత మేసి ఊరికి పాలు మోసుకొస్తున్నాయి.

గంగడు పలుపుతాళ్ళు పేనాడు.

పెద్ద గోలెంలో నీళ్ళు నింపాడు.

చిన్న గోలాల పాకుడు కడిగి నీళ్ళు నింపాడు.

కోళ్ళను కమ్మాడు. పశువులకు కుడితి పెట్టాడు.

అరుగుమీద దీపం వెలిగించాడు.

కడుపులో కుంపటి మోశాడు.

* * *

సూర్యుడు తల్లి ఒడినుంచి లేవకముందే గంగడు నిద్ర ఒడిలోంచి లేస్తాడు.

గంగడి తండ్రికి తుమ్మల గడ్డలో ఎకరం పొలం ఉండేది. తల్లి చిన్నప్పుడే పోయింది. వాళ్ళ పొలం పక్కన పాడుబడిన ఓ మోటబావి వుండేది. ఒక రోజు ఉదయం ఆ బావిలో చాకలి ముత్తమ్మ శవం తేలింది. ఆ మరునాడు తన తండ్రి పొలం దున్నతున్నవాడు దున్నుతున్నట్టే రక్తం కక్కుకొని ప్రాణాలు వదిలాడు. అప్పట్నించి అక్కడ దెయ్యాలు తిరుగుతున్నాయన్న పుకారు బయలుదేరింది. పగటి పూట కూడా జనం అక్కడ అడుగు పెట్టడానికి జడిసేవారు- ఆ విధంగా వాళ్ళ పొలం "దెయ్యాల దిబ్బ"గా మారిపోయింది. అందులో తుమ్మలు, తుప్పలు మొలిచాయి.

మరునాడు పొద్దున్నే లేచి పాలు పితికి, పశువుల పాక బాగుచేసి, కోళ్ళను వదిలి, పశువులను మందలో కలిపి బావి దగ్గర మొహం కడుక్కొని దోసెడు నీళ్ళు తాగాడో, లేదో బడాబడా కక్కేశాడు. మొన్న మధ్యాహ్నం తాగిన అంబలి. కడుపులో ఏ ఆసరా పడక పరగడుపున్నే నీళ్లు తాగేసరికి గంగడికి వాంతి అయింది.

"వాడు నిన్న ఏడికి పోయిండో చెప్పిండా?" అని భార్యను అడిగాడు పాపారావు.

"లేదండి. ఎక్కడికి పోయిండు కావచ్చు ముండాకొడుకు" అన్నారు రంగమ్మగారు.

"పోతడే....వాడి తోలు వలుస్త ఎవని పనికన్న పోయిండంటె. లంబ్డికొడుకును బయటికి పోనీయకు- ఇయ్యాలగూడ కూడుపెట్టకు—"

"వాడు బయటికి పోకపోతె ఎట్లనుండి పొయ్యిల కట్టెలు అయిపోయినయిగదా."

"పోయి కొట్టుక రమ్మను.... ఏడికన్న పోయిండో బొక్కలు విరుగుతయని చెప్పు నేను పొలంకాడికి పోతాను...." అని చెప్పి వెళ్ళిపోయాడు పాపారావు.

గంగడికి నీరసంగా ఉంది. తల దిమ్ముగా ఉంది. కళ్ళకు చీకటి కమ్ముతోంది. అడుగు తీసి అడుగు వేయలేక పోతున్నాడు. అయినా గొడ్డలి భుజాన వేసుకొని కట్టెలకు బయలుదేరాడు.

గొడ్డలి బరువును మోయలేక భుజం వణుకుతున్నది. కాళ్ళు తడబడుతున్నాయి. నాలుక పిడచగట్టుక పోతోంది.

ఎండ తీవ్రంగా వుంది.

గంగడి వీపు మండుతున్నది.

నల్లగుట్ట పక్కన మధ్యాహ్నం రెండు గంటల దాకా గంగడు కట్టెలు కొడుతూనే ఉన్నాడు....

కొంచెం దూరంలో ఎల్లడు, అతని కూతురు మనెమ్మ. ఊరిలో అమ్మడం కోసం కట్టెలుకొట్టి మోపులు కడుతున్నారు.

గంగడి ఒళ్ళంతా చెమటతో తడిసి పోయింది. బలమంతా కూడదీసుకొని.... ప్రాణాలు బిగపట్టుకొని.... కళ్ళల్లో కొన ఊపిరితో........ కట్టెలు మోపులు కడుతున్నాడు.... ఇక అతని వశం కాలేదు. మూసుకపోతున్న కనురెప్పలు తెరవలేక పడిపోతున్న చేతులు ఆపలేక....కూలబడి పోయాడు—

పడిపోయిన గంగడిని చూసి ఎల్లడు కూతురు మనెమ్మ.... "ఓయ్యా గంగయ్య పడిపోయిండే...." అంటూ చేతిలోని మోపు వదిలి గంగడిదగ్గరికి పరుగున వచ్చింది.

ఛంకలకింద చేతులువేసి గంగడిని చెట్టునీడకు చేర్చింది.

దూరానఉన్న ఎల్లడుకూడా ఆత్రంగా వచ్చాడు.

"వొద్దు బిడ్డా అళ్ళు ఎక్కువ కుల మోల్లె ముట్టుకోకు...." అన్నాడు ఎల్లడు.

"నేను కులాన్ని ముట్టుకుంటలేనయ్యా మనిషిని ముట్టుకుంటాన...." అంది మనెమ్మ.

గంగడిని చెట్టుకు ఒరిగించి కూర్చోబెట్టింది. తాము తెచ్చుకున్న చద్దిమూట విప్పి చిప్పలో గడక అంబలి పోసుకొచ్చి— "తాగు గంగయ్యా......" అంటూ నోటికి అందించింది.

ఆకలి ఆకలికి అర్థమవుతుంది.

ఆకలి కళ్ళు ఆకలి కళ్ళకే అర్థమవుతాయి.

ఆత్రంగా ఆ అంబలి తాగాడు గంగడు.

ఎల్లడు భయపడుతూ అటూ, ఇటూ చూశాడు.... చుట్టుపక్కల ఎవరూ లేరు.

"నీ తోటి ఇంత గొడ్డుచాకిరి చేయించుకొని బుక్కెడు అంబలి కూడా పోత్తలేరా గంగయ్యా...." అంది మనెమ్మ జాలిగా చూస్తూ—

గంగడు మనెమ్మను చూశాడు.... ఆమె కళ్ళలోని తడిని చూశాడు.... ....ఆ దయకు, ఆర్ద్రతకు గంగడి గుండెలోంచి దుఃఖం పొంగుకొచ్చింది. నీళ్ళు నిండిన కళ్ళతో రెండు చేతులు జోడించాడు.... ఆమె తన ప్రాణాలు కాపాడిన దేవత....

అటునుంచి పోతున్న సాతాని పాపయ్యను చూసి ఎల్లని పంచప్రాణాలు పోయాయి.

"లేవే.... అక్కణ్నుంచి లేవే...." అని బిడ్డను దూరంగా లాక్కుపోయాడు.

కాని అప్పటికే సాతాని పాపయ్య మన్నెమ్మ గంగడికి అంబలి తాగించడం చూశాడని అతనికి తెలియదు.

* * *

సాయంకాలం....

గంగడు కట్టెలమోపులు తెచ్చి దొడ్లో వేశాడు.

అంతలో బయట్నించి పాపారావు నిప్పులు కక్కుతూ వచ్చాడు.

"ఏదేవాడు- ఆ లంబ్డికొడుకేడీ?.... మాదిగదాన్ని ముట్టుకున్నడట." అంటూ హంటర్ అందుకొని గంగడి మీదికొచ్చాడు.

"మాదిగవాని చేతికూడు తింటావురా కుక్కల కొడుకా...." అని బూతులు తిడుతూ గంగడి వీపు మీద హంటర్‌తో కొట్టసాగాడు. గంగడు కిందబడిపోయాడు. చిన్న తాకిన దెబ్బల మీదనే దెబ్బలు....

వింత వార్తలు

ప్రేమ-పెళ్ళి; గుర్రము-బండి

ప్రేమించి పెళ్ళి చేసుకొనడానికి, గుర్రపు బండికి చాలా దగ్గర సంబంధముది. గుర్రం ప్రేమకు చిహ్నమైతే బండి సంసారానికి చిహ్నం. గుర్రాలను కట్టిన తెల్లటిబండి నగరవీధుల్లో కార్ల రద్దీలో మెల్ల మెల్లగా పోతుంటే ప్రజలకుకూడా చూడటానికి ఎంతో ముచ్చటగా వుంటుంది. జర్మనీ యువతీ యువకుల్లో వివాహానంతరం తెల్లటి గుర్రపు బండ్లలో వూరేగింపుగా పోవాలనే కోరిక యెక్కువవుతున్నది. ఇది మళ్ళీ కొత్త చిగుళ్ళు వేస్తున్న వారి ప్రాచీన సంప్రదాయం. పశ్చిమ జర్మనీలో వివాహంపట్ల కూడాయెక్కువమంది ఆకర్షితులౌతున్నారు గత సంవత్సరంలో పశ్చిమ బెర్లిన్ నగరంలో 12 వేల జతలు వివాహాలు చేసుకుని దంపతులైనారు. గత యేడాది జననాలసంఖ్య కూడా చెప్పుకోతగినంతగా పెరిగింది.

—(గ్లోబల్)

నిన్నటి ఎర్రచారల మీద రక్తం చారలు..

"ఓయ్యా కొట్టకు.... ఓయ్యా నీ కాల్మొక్కుతా కొట్టకు...." గిలగిలా కొట్టుకోసాగాడు గంగడు.

"దూరం వుండురా ముండాకొడుకా దూరం వుండు. మాలదాని కూడు తిని నా కాళ్ళు ముట్టుకుంటవా...." బలంగా మరో దెబ్బ....

"ఓయ్యా నీ బాంచెను....కాల్మొక్త.... కొట్టకు...."

"నీకు బుద్ధి లేకపోతే ఆ ముండ కుండొద్దా, నిన్ను ముట్టుకుంటదా.... నీకు అంబలి తాగిస్తదా...." మోచేతులమీద.. మోకాళ్ళమీద దెబ్బలు పడుతున్నాయి.... మనెమ్మ జాలి చూపులు....దయ ఆమె కళ్ళలో తడి...."నీతో గొడ్డుచాకిరీ చేయించుకొని బుక్కెడు అంబలి పోత్తలేరా గంగయ్యా...."

అంతే....దొర చేతిలోని హంటర్ అలాగే ఆగిపోయింది.

గంగడు లేచాడు....

రెండడగులు ముందుకు వేశాడు....

"దొరా...."

గంగడి పిడికిలి బిగుసుకుంది....

ఆ హంటర్ పట్టి.... లాగి....

దూరంగా విసిరేశాడు....

దొర కొయ్యబారిపోయాడు....

అతని చేతులాడటం లేదు.... గొంతు పెగలడం లేదు.

గంగడు చుట్టూ చూశాడు.... చిన్నప్పట్నించి అక్కడ తాను చేసిన చాకిరంతా గుర్తుకొచ్చింది.... ఏడుపొచ్చింది....

వెనక్కు అడుగులు వేసి.... ఏడుస్తూ. పరుగెత్తుకుంటూ అక్కణ్నుంచి వెళ్ళిపోయాడు.

ఎటు పోతున్నాడో తెలియదు....గమ్యమేదో తెలియదు.... అలా పరిగెడుతూ వెళ్ళిపోసాగాడు....

రాత్రయింది....

గంగడు పరిగెడుతూ పోతూనే ఉన్నాడు.... చీకట్లో ఎటు పోతున్నాడో అతడికి తెలియదు....

ఎదురుగా ఏదో తగిలింది. .. బండ.... దానిమీద కూలబడిపోయాడు.

గంగడి పిడికిలి బిగుసుకుంది.... చేతికేదో తగిలింది. గట్టిగా ఉంది.... పాపారావు తలను రాకుతున్నట్టు దాన్ని తీసి బండ కేసి రాకసాగాడు....

తెల్లవారింది....

గంగడి చేతిలోది గొడ్డలి! ఎప్పటిదో మట్టిలో సగం కూరుకుపోయి చిలుము పట్టిన గొడ్డలి. రాత్రంతా బండకు రాకడంతో దారు తేలి మెరుస్తున్నది.

గంగడు చుట్టూ కలయజూశాడు. తానున్నది దిబ్బలో.... దెయ్యాల దిబ్బలో... దెయ్యాల దిబ్బగా మారిన తన తాత తండ్రుల పొలంలో....

ఓ కొమ్మ విరిచి ఆ గొడ్డలికి వేశాడు- తుమ్మలన్నీ నరుకసాగాడు-

తుమ్మ చెట్ల మొదళ్ళ మీద బలంగా గంగడి గొడ్డలి పడసాగింది.

తూర్పు వెలుగుతోబాటు ఊరు ఊరంతా "గంగడు దెయ్యాల దిబ్బల తుమ్మలు కొట్టేసి పొలం చేస్తున్నాడట...." అనే వార్త ప్రాకిపోయింది!

కొంతమంది వచ్చి అప్పటికే చూసి వెళ్ళారు కూడా- గంగడు ఎవరినీ చూడటం లేదు.... తన పొలాన్ని చూస్తున్నాడు. తుమ్మలు నరుకుతున్నాడు— తుప్పలు తవ్వేస్తున్నాడు-

మన్నెమ్మ తప్ప గంగడి దగ్గరకి ఎవరూ పోలేదు....

గంగడు ఇంకా రక్తం కక్కుకొని చావకపోవడం ఊరును ఆశ్చర్యపరిచింది.

తుమ్మల్ని నరుకుతున్న గంగడు దెయ్యాల్ని నరుకుతున్న గంగడిలా కనిపించాడు.